నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023

JANAGAON

పేజీలు : 8
PAGES


# అభివృద్ధిని చూసి పల్లాను గెలిపించండి

- నాడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం
- బిందెడు నీళ్ల కోసం అల్లాడిన ప్రజలు
- నేడు గోదావరి జలాలతో సస్యశ్యామలం
- సీఎం కేసీఆర్ కృషితో జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి
- బచ్చన్నపేట రోడ్‌షోలో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు
- హాజరైన బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి

8లో



బచ్చన్నపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ


పాలకుర్తిలో నిర్వహించిన రోడ్‌షోలో వేలాదిగా ప్రజలు

# రిస్క్‌వద్దు.. కారుకు గుద్దు..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదు..

- వ్యవసాయాన్ని పండుగలా మార్చిన బీఆర్‌ఎస్
- ఢిల్లీకి గులాంలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు
- సీఎం కేసీఆర్‌కు ప్రజలే హైకమాండ్..

‘రిస్క్‌వద్దు.. కారుకు ఓటు గుద్దు’ అంటూ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునివ్వడం ప్రజలను ఆకట్టుకున్నది. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే నెమురుగొమ్ముల సుధాకర్‌రావు, జడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డితో కలిసి శనివారం పాలకుర్తిలో రోడ్ షో నిర్వహించగా భారీ స్పందన లభించింది. అశేషంగా తరలివచ్చిన ప్రజలు దారిపొడవునా వారిపై పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు పాలకుర్తి ఎలా ఉండేది?.. ఇప్పుడెలా ఉందో ప్రజలు మనసుపెట్టి ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నాడు అర్ధరాత్రి వచ్చే దొంగ కరెంటు కోసం రైతులు బావుల కాడికి కావలి పోయిన రోజులను మరిచిపోవద్దన్నారు. మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌ను తరిమికొట్టి, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలు అండగా నిలువాలని ఆయన కోరారు. ఢిల్లీకి గులాంలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలన్నారు. ‘ఉత్తర ప్రదేశ్‌లో చెల్లని ముఖం ప్రియాంకాగాంధీ.. తెలంగాణలో చెల్లుతుందా..’అని ప్రశ్నించారు. పాలకుర్తిలో ఆత్మగౌరవానికి, నోట్ల కట్టలకు మధ్య పోటీ జరుగుతున్నదన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ఎర్రబెల్లిని గెలిపించాలని హరీశ్‌రావు ప్రజలను కోరారు.

-పాలకుర్తి రూరల్, నవంబర్ 25


రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి

- ఉత్తరప్రదేశ్‌లో ప్రియాంక ఉత్తదే..
- యూపీలో చెల్లని మొఖం.. తెలంగాణలో చెల్లుతుందా..
- ‘రైతుబంధు’ ఇచ్చిన బీఆర్‌ఎస్ కావాల్నా.. కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ కావాల్నా..
- పాలకుర్తిలో ఆత్మగౌరవానికి.. నోట్లకట్టలకు మధ్య పోటీ..
- అభివృద్ధిని చూసి ఎర్రబెల్లిని గెలిపించండి
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపు
- పాలకుర్తిలో వేలాది మంది ప్రజలతో రోడ్‌షో

3

# సీఎం కేసీఆర్ కృషితోనే ప్రగతి


స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ముదిరాజ్ కాలనీలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

- అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- పార్టీ శ్రేణులతో కలిసి మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

8

# ఆ పాలనలో కాళరాత్రులే

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే

- నాటి చీకటి రోజులు మళ్లీ రావద్దు
- కరెంటు లేని ఎవుసం చేయలేం
- రైతులను ఆగంజెయ్యాలని చూస్తున్నరు.. భూములను కాజేయాలని పన్నాగం పన్నుతున్నరు
- ‘హస్తం’ పార్టీపై రైతులు, ప్రజల మండిపాటు
- బీఆర్‌ఎస్ పాలనే బాగుందంటూ కితాబు

- మధ్య పేజీలో

